GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 29 -7-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన
# పనులు వేగంగా పూర్తి చేయాలి

- కేజీబీవీ విద్యార్థులకు ఎంఎస్ వర్డ్ , ఎక్సెల్ నేర్పాలి
- హత్నూర కేజీబీవీ పాఠశాలలో కలెక్టర్ రాత్రి నిద్ర
- విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేసిన కలెక్టర్
- ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో తాసిల్దార్ లతో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమీక్ష
- రెవెన్యూ అధికారులు వచ్చిన దరఖాస్తులు ఆన్లైన్ లో నమోదు చేయాలి
- పెన్షన్ దారులకు బయోమెట్రిక్ విధానం పై కలెక్టర్ ఆరా..!

2లో

## ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ



ప్రజావాణిలో వచ్చిన విన్నపాలను సత్వరమే పరిష్కరించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు కమిషనర్‌కు తమ అర్జీలను అందజేశారు. ప్రజల విన్నపాల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని అధికారులను ఆదేశించారు. ప్రతి అర్జీదారుడు సమస్య పరిష్కారం కోసం తిరిగి అదే సమస్య విన్నవించకుండా హెచ్ఓడీలు కృషి చేయాలన్నారు. ప్రజావాణికి 66 విన్నపాలు రాగా అందులో టౌన్‌ప్లానింగ్ విభాగానికి 32, ట్యాక్స్, శానిటేషన్ విభాగాలకు 8 చొప్పున, ఇంజినీరింగ్ విభాగానికి 5, యూబీడీ విభాగం 3, వెటర్నరీ, కూకట్‌పల్లి జోన్, విజిలెన్స్, ఎల్‌డబ్ల్యూఎస్, అడ్మిన్, ఎస్టేట్, ఫైనాన్స్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా, ఫోన్ ఇన్ ద్వారా మూడు పిర్యాదులు అందినట్లు అధికారులు పేర్కొన్నారు.



## లంపెన్ గ్యాంగ్ దాడి.. యువకుడు ఆత్మహత్య

ఖైరతాబాద్, జూలై 28 : ఖైరతాబాద్‌లో లంపెన్ గ్యాంగ్ చాపకింద నీరులా రాజ్యమేలుతోంది.. పోలీస్ స్టేషన్‌కు అత్యంత సమీపంలో ఠాణా సాక్షిగా ఈ గ్యాంగ్ దాడులు, దౌర్జన్యా లు, సెటిల్‌మెంట్లు, అర్ధరాత్రుళ్లు గంజాయి దందా చేస్తున్నదని స్థానికులు ఆరోపిస్తున్నారు. తాజాగా ఓ యువకుడిపై దాడి చేసి కొట్టగా అ వమానభారంతో ఆతను ఆత్మహత్య చేసుకోవడంతో వారి అరాచకాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. పోలీసుల కథనం ప్రకారం.. ఖైరతాబాద్‌లోని న్యూ సీఐబీ క్వార్టర్స్‌కు చెందిన వీరబోయిన ముఖేశ్‌బాబు (30) పాలవ్యాపారం నిర్వహిస్తున్నాడు. స్థానికంగా అమ్మవారి దేవాలయం వద్ద ఓ బ్యానర్ తొలగింపు విషయంలో కొందరు వ్యక్తులు అతనిపై దాడి చేయడంతో అవమానంగా భావించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృ తుడి సోదరుడు రాకేశ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ముఖేశ్ బాబు ఆత్మహత్య చేసుకోవడానికి కారకులు మాత్రం ఆ గ్యాంగేనని స్థానికులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. మృతుడి ఇంటి వద్దకు భారీ సంఖ్యలో చేరుకున్న స్థానికులు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. పోలీసులు నిందితులను తప్పించే ప్రయత్నం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు వచ్చిన ఎమ్మెల్యే దానం నాగేందర్, విచారణ కోసం వచ్చిన పోలీసులపై స్థానికులు తిరగబడ్డారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు, ఎమ్మెల్యే వెనుదిరిగారు. సైఫాబాద్, ఖైరతాబాద్ పీఎస్‌ల పర్యవేక్షణ బాధ్యత చేపడుతున్న ఓ పోలీస్ ఉన్నతాధికారి అండదండలతో దాడు లు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నా రంటూ స్థానికులు బహిరంగంగానే ఆరోపించారు. అంతటితో ఆగకుండా పోలీస్‌స్టేషన్ వద్దకు వెళ్లి నిరసన తెలిపారు.

# మీపై కేసు నమోదైంది.. విచారణకు రండి

హ్యూమన్ ట్రాఫిక్ కేసులో మీరు విచారణకు బెంగుళూరుకు రావాలి.. రాలేని పక్షంలో మిమ్ముల్ని డిజిటల్ అరెస్ట్ చేసి విచారిస్తామంటూ సైబర్‌నేరగాళ్లు ఓ రిటైర్డ్ ఉద్యోగి దంపతులను బెదిరించి.. 45 రోజులుగా దఫదఫాలుగా రూ.47లక్షలు దోచేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఎల్బీనగర్‌కు చెందిన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగికి మే 30న సైబర్ నేరగాళ్లు ఫోన్‌చేసి.. తాము టెలిఫోన్ డిపార్టుమెంట్ నుంచి మాట్లాడుతున్నాం.. మీకు చాలా కేసులతో సంబంధాలు ఉన్నాయి.. మీ ఫోన్ బ్లాక్ చేస్తున్నాం..మీపై బెంగుళూర్ పోలీసులు కేసు నమోదు చేశారు.. శివప్రసాద్ అనే పోలీస్ అధికారితో మాట్లాడాలంటూ ఒక నంబర్‌ను ఇచ్చారు. వెంటనే రిటైర్డ్ ఉద్యోగి.. ఆ ఫోన్ నంబర్‌కు ఫోన్ చేయగా.. అవతలి నుంచి మీరు విచారణ నిమిత్తం బెంగుళూర్‌కు రావాలంటూ సూచించగా..తనకు బెంగుళూరు తెలియదని, అక్కడికి రాలేనంటూ చెప్పాడు.. వెంటనే పోలీస్ అధికారి( సైబర్‌నేరగాడు) అతనికి వీడియో కాల్ చేసి, మీ నంబర్‌తో మిమ్మల్ని డిజిటల్ అరెస్ట్ చేస్తున్నామని బెదిరించి.. ఆధార్, ఫోన్ నంబర్, పాన్ కార్డు, బ్యాంకులతో పాటు ఇతర వివరాలు సేకరించి.. ఈ విషయం ఎవ్వరికీ చెప్పొద్దని బెదిరించారు. ఇంతకు నేను చేసిన నేరమేంటి అని బాధితుడు ప్రశ్నించగా.. సదాకత్ ఖాన్ అనే పేరు మోసిన నేరస్థుడికి సంబంధించిన హ్యూమన్ ట్రాఫిక్ కేసుతో మీకు సంబంధాలున్నాయి.. మీ ఆధార్ కార్డును విక్రయించా రు.. నకిలీ బ్యాంకు ఖాతాలు తెరిచి రూ. 30 లక్షలు అందులో డిపాజిట్ అయ్యాయి.. మీపై సైబర్ సెల్‌లో కేసు నమోదయ్యింది.. మిమ్మల్ని వెంటనే అరెస్ట్ చేయాల్సి ఉందంటూ మే 31, జూన్ 1న రెండు రోజుల పాటు సైబర్‌నేరగాళ్లు బాధితులతో వీడియో కాల్‌లో మాట్లాడారు. మీరు ఈ కేసు నుంచి బయటపడాలంటే ఐపీఎస్ అధికారి నవజోత్ సిమి ఆఫీసర్‌తో మాట్లాడంటూ ఒక నంబర్ ఇచ్చారు. బాధితులు ఆ నంబర్‌కు ఫోన్ చేయగా.. మీరు నేరం చేశారో, లేదో, తెలియాలంటే విచారణ చేయాల్సి ఉంటుందని.. మీ ఖాతాల్లో నేరానికి సంబంధించిన డబ్బులు డిపాజిట్ కాలేదని తేలాల్సి ఉందని.. అప్పటి వరకు మీరు కొంత డబ్బును ఆర్‌బీఐ నేతృత్వంలోని బ్యాంకు ఖాతాలోకి డిపాజిట్ చేసి విచారణ ఎదుర్కొవాలని..అందుకు సంబంధించిన రాకేశ్‌కుమార్ అనే అధికారి మీతో మాట్లాడు తాడంటూ సూచించారు. రాకేశ్‌కుమార్ ఇచ్చిన నంబర్లకు అదే రోజు రూ.11 లక్షలు డిపాజిట్ చేశారు.. అలా జూన్ 3 నుంచి 13 వరకు రోజు గంటసేపు డిజిటల్ అరెస్ట్‌తో సైబర్‌నేరగాళ్లు బాధితులకు ఫోన్‌చేసి మాట్లాడారు. మీరు రూ. 35.73 లక్షలు చెల్లిం చాలంటూ ఆదాయపన్ను శాఖ నుంచి నోటీసు వచ్చిందని ఆ డబ్బును డిపాజిట్ చేయాలంటూ సూచించారు. అలా జూలై 23వరకు సైబర్‌నేరగాళ్లు ప్రతి రోజు వీడియో కాల్‌లో టచ్‌లో ఉన్నారు. ఈ మధ్యలో బాధితుడు విజయవాడలో ఉన్న తన భార్య పేరుపై ఉన్న ఫ్లాట్‌ను విక్రయించాడు. అక్కడ వచ్చిన డబ్బులను సైబర్‌నేరగాళ్లు చెప్పిన ఖాతాలోకి డిపాజిట్ చేస్తూ వెళ్లాడు. ఇలా రూ. 46,74,101 సైబర్ నేరగాళ్లు సూచించిన ఖాతాలోకి దఫ దఫాలుగా డిపాజిట్ చేశాడు. ఈ క్రమంలో తెలిసిన వారితో ఈ విష యాన్ని చర్చించగా ఇదంతా మోసమంటూ చెప్పడంతో బాధితు డు ఆదివారం రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫి ర్యా దు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రోడ్లు, డ్రైనేజీ పనులను చేపట్టిన అధికారులు









**గండిపేట్(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బాబుల్‌రెడ్డినగర్‌లో నెలకొన్న సమస్యలపై క్రైమ్ మిర్రర్ పత్రికలో ప్రచురించిన వార్తకు అధికారులు స్పందించారు. సోమవారం బాబుల్‌రెడ్డినగర్‌లో కరువైన ప్రాథమిక సౌకర్యాలు అనే శీర్షికకు అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ప్రాథమిక సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. మురుగునీటితో నిండిన రోడ్లు, గుంతలమయమైన మార్గాలు, సరిగా వెలగని వీధిదీపాలు, దోమల బెడదతో ప్రజలు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ సమస్యలన్నిటిని మించి స్థానిక అధికారుల నుంచి కనీస స్పందన కూడా లభించకపోవడంతో కాలనీ వాసులు ఆవేదనకు గురైయ్యారు. ఈ నేపధ్యంలో క్రైం మిర్రర్ పత్రికలో వార్తను ప్రచురించారు. దీంతో అధికారులు స్పందించి రోడ్లు, డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఈ సందర్భంగా సమస్య పరిష్కారానికి వార్త ప్రచురించిన క్రైమ్ మిర్రర్‌కు స్థానిక ప్రజలు ధన్యావాదాలు తెలిపారు.



# ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం

**గండిపేట్(క్రైం మిర్రర్):** విద్యుత్ వినియోగదారుల నుంచి క్షేత్రస్థాయిలో వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలని ఎస్ఈ శ్రీరామ్‌మోహన్, రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ డివిజనల్ ఇంజనీర్ పి.రత్నాకర్‌రావులు సూచించారు. సోమవారం రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి సెక్షన్‌లో అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, శాస్త్రీపురం అసిస్టెంట్ ఇంజనీర్ సుధాకర్‌బాబులతో కలిసి ఆశమాబాద్, క్రిస్టల్ టౌన్‌లలో 1912, ట్విట్టర్‌లో విద్యుత్ వినియోగదారుల నుంచి వచ్చిన సమస్యలను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు బాధ్యతాయుతంగా పని చేస్తున్నామని అన్నారు. విద్యుత్ వినియోగదారులు అధికారులకు సహకరించి సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించాలని కోరారు.

# అపూర్వం పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006–2007 సంవత్సరం 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం పూర్వ విద్యార్థులు అంతా పాఠశాల ప్రాంగణంలో ఒకే చోట కలిసి గతం నాటి స్మృతులను నెమరు వేసుకొని ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులంతా ఒకే చోట కలవడంతో పాఠశాల ప్రాంగణం పండగ వాతావరణంలా కనిపించింది. అనంతరం విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించి గురుభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ గురువులు నిరంజన్, కృష్ణమూర్తి, ప్రసన్న లక్ష్మి, ఇస్మాయిల్, శైలజ, జంగా చారి, కిషన్, లవలక్ష్మి, జయశ్రీ, గణేష్, చారి, విజయలక్ష్మి, యాదయ్య, ఆయమ్ములు, తదితరులు పాల్గొన్నారు



# గోదావరి ప్రాంతాల్లో 'ఉచిత ఆరోగ్య శిబిరాలు'

- డాక్టర్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో దమ్మూరు గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంపు
- ఉచిత పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేసిన వైద్య సిబ్బంది

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ పలిమెల మండలాల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబటిపల్లి వైద్యురాలు కళ్యాణ్ ఆదేశాల మేరకు నీలంపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్ మల్లికార్జున్ ఎమ్ ఎల్ హెచ్ పి ఆధ్వర్యంలో దమ్మూర గ్రామంలో ప్రభుత్వ ఉచిత ఆరోగ్య మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ రకాల రుగ్మాతలతో బాధ పడుతున్న వారిని పరిశీలించి, వారికి తగు పరీక్షించి నిర్వహించి అవసరమైన ఉచిత మందులను పంపిణి చేయడం జరిగినది. గ్రామములోని అన్నీ కాలనీల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించి ఇళ్లల్లో నీటి నిలువలు లేకుండా చూసుకోవాలిని నీటి కొరకై వాడుకునే పాత్రలు వారంలో కనీసం రెండుసార్లు అయినా నీటిని పారబోసి శుభ్రంగా కడుక్కొని మళ్లీ నింపుకోవాలి సూచించారు. ఇంటి పరిసరాల్లో ఖాళీ డబ్బాలు, సీసాలు, త్రాగి పడేసిన కొబ్బరి బోండాలు, కొబ్బరి చిప్పలు, పగిలిన కుండలు, వివిధ రకాల చెత్తా చెదారంతో నిండిన పెద్ద వస్తువులను ఉంచుకోకూడదని సూచించారు. ఇండ్లలో నిల్వలు లేకుండా చూసుకోవాలి, నీటి నిల్వలు ఉన్నట్లు అయితే 4 లేదా 5 రోజుల్లో దోమలు గ్రుడ్లు పెట్టి అదే తోక పురుగులు (లార్వా) గా




మారుతుంది, ఆ తోక పురుగులు పక్వానికి వచ్చి ప్యూపా దశకు వచ్చి చివరగా దోమలుగా మారి అవే మన ఇంట్లో సంచారిస్తూ మనుషులను కుట్టి రక్తం త్రాగుతూ జీవిస్తాయి. దోమలు నాన్నారకాలుగా ఉంటాయి, అవి కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా లాంటి రోగాలు వ్యాపిస్తాయి అని వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వి. సోనాజీ, వి. లక్మి, కె.సత్యనారాయణ, యస్. పుష్ప, బి. లావణ్య, ఆర్ శ్రీలత లు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించి ప్రజల ఇబ్బందులు తీర్చండి : మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 31వ డివిజన్ శాంతినగర్, లక్ష్మీనగర్ కాలనీలలో పర్యటించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. ఈ సందర్భంగా కాలని సమస్యలను అడిగి తెలుసుకున్న మాజీ మేయర్ అధికారులకు సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అనంతరం బడంగ్ పేట్ బాలాపూర్ రోడ్డు అధ్వానంగా మారడంతో అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. బీటీ రోడ్డు పూర్తిగా చెడి పోవడంతో వాహన దారులకు ఇబ్బందులు పడుతున్నారని త్వరగా ఆ గుంతలు పూడ్చి రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ వెంకన్న, ఏఈఈ హరీష్,



శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, వార్డు ఆఫీసర్ శ్రీకాంత్, శ్రీనివాస్ గుప్తా, గిరి ముదిరాజ్, శివ కుమార్ కాలని వాసులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** 12 సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా మొదటిసారిగా పెద్ద ఎత్తున రేషన్ కార్డుల పంపిణీని చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. కొత్తగా వచ్చిన కార్డులతో కలిపి రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుదారుల సంఖ్య 95.56 లక్షలకు చేరుకుందని, 3.09 కోట్లకు పైగా లబ్ధిదారులు ఉన్నారని, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ దార్శనికత నుండి ప్రేరణ పొందిన ఈ పథకం నిజమైన సంక్షేమానికి ప్రతీక అని అన్నారు. గతంలో కేంద్రంలో ఉన్న యుపీఏ ప్రభుత్వం ప్రభుత్వం జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని ఆమోదించి పేదప్రజలకు భరోసా ఇచ్చిందని అన్నారు. దీని ద్వారా ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణ తన జనాభాలో 80% మందికి ఒక్కొక్కరికి 6 కిలోల సన్న బియ్యం పూర్తిగా ఉచితంగా అందించే రాష్ట్రంగా నిలిచిందని అటువంటి సన్నబియ్యం పేదలకు ఎంతో సంతోషముగా, ఆత్మగౌరవంతో లబ్ధిపొందున్నారని పారిజాత నర్సింహారెడ్డి అన్నారు.



## శంకర్పల్లిలో ముఖ్యమంత్రి సహాయ నిధి, నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం

- శంకర్ పల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి
- వైస్ చైర్మన్ కాసెట్టి చంద్రమోహన్

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** సోమవారం శంకర్ పల్లి పట్టణంలోని మణి గార్డెన్స్ లో మండలానికి చెందిన లబ్దిదారులకు మంజూరైన నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం శంకర్ పల్లి పట్టణం మరియు మండలానికి చెందిన లబ్ధిదారులకు మజూరైన %=ం%.10,71,000/- (రూపాయలు పదిలక్షల డెబ్బై ఒకటివేలు) విలువ గల 26 చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ సి ఎమ్ ఆర్ ఎఫ్ చెక్కులను అందజేశారు.రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ప్రజాపాలనలో పాల్గొనారు. ఈ కార్యక్రమంలో శంకర్పల్లి మార్కెట్ కమిటీ పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి , వైస్ చైర్మన్ కాసెట్టి చంద్రమోహన్, మాజీ కౌన్సిలర్లు, లక్ష్మమ్మ రాంరెడ్డి , చంద్రమౌళి , ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీల్లో ఖాళీలకు దరఖాస్తుల ఆహ్వానం: డిఈవో రమేష్ కుమార్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి :** నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని 20 కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను బాలికల ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఎంపీసీ, బైపిసి, సీఈసీ, ఎంపిహెచ్ డబ్ల్యు, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కోర్సులకు కేజీబీవీల వారీగా ఈనెల 30లోగా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రకటనలో తెలియపరిచిన ఆయా గ్రూపులో నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని 20 మండలాల పరిధిలోని 20 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో సీట్లు ఖాళీగా ఉన్నాయని డిఇఓ తెలిపారు. జిల్లా పరిధిలోని 20 కళాశాలల్లో ప్రవేశం పొందాలనుకునే జిల్లాలోని బాలికలు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఆయా కేజీబీవీల ప్రత్యేక అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని డీఈవో సూచించారు. కస్తూరిబా బాలికల విద్యాలయాల్లో నాణ్యమైన భోజనం, మెరుగైన వసతి, సౌకర్యాలతో కూడిన మెరుగైన విద్యను అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని బాలికలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మీర్పేట్ బిజెపి ప్రధాన కార్యదర్శులుగా ధ్యాసాని తిరుపతిరెడ్డి, ఇంద్రావత్ రవి నాయక్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శులుగా ద్యాసాని తిరుపతి రెడ్డి, ఇంద్రావత్ రవి నాయక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పతంగి రాజగోపాల్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, మహేశ్వరం కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొలను శంకర్ రెడ్డి, స్థానిక కార్పొరేషన్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ మాకు అప్పజెప్పిన పదవిని బాధ్యతగా భావిస్తూ క్షేత్రస్థాయి నుండి భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేయడమే కాకుండా ప్రజా సమస్యల పరిష్కార దిశగా పోరాడుతామని అలాగే కేంద్రంలో భారత జనతా పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తామని తెలిపారు.





# పాఠశాల పరిసరాల పరిశుభ్రత బాధ్యత ఉపాధ్యాయులదే

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- మంచి చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం లభిస్తుంది...
- పాఠశాలలో విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా చూడాలి

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** చదువు తోనే సమాజంలో ఉన్నత స్థానం లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు బాధ్యతతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.సోమవారం సింగరేణి మండలం కారేపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కలెక్టర్ స్కూల్ పరిసరాలు, పిల్లల టాయిలెట్స్, గ్రౌండ్, స్టోర్ రూమ్స్, సైన్స్ ల్యాబ్ పరిశీలించి, పాఠశాల నందు తరగతి గదులు తిరుగుతూ, విద్యా భోదన ప్రకియను పరిశీలించారు.పాఠశాలలో ఆరవ తరగతి, 8వ తరగతి క్లాస్ రూం లోకి వెళ్లి ఉపాధ్యాయులు ఇంగ్లీష్ బోధిస్తున్న తీరును పరిశీలించారు. ముందుగా పాఠశాల తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. రెండు జతల స్కూల్ యూనిఫామ్ లు, పాఠ్య పుస్తకాలు, నోట్స్ బుక్స్ అన్ని అందించారా, విద్య బోధన ఎలా ఉంది, రోజు మంచి మధ్యాహ్న భోజనం పెడుతున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులతో ఇంగ్లీషు పాఠం చదివించారు. పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి, విద్యార్థుల విషయావగాహన పరీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు ఇప్పటి నుంచే కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు వారి ఆరోగ్యం, ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని




ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ అందించామని తెలిపారు. విద్యార్థులు తప్పకుండా రోజు యూనిఫామ్ ధరించాలని అన్నారు. పాఠశాలలో చెత్తచెదారం లేకుండా, మన ఇంటిలాగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని అన్నారు.స్కూల్ లో విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా చూడాలని, విద్యార్థుల విద్య పట్ల నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్, పిల్లలకు వడ్డించే మధ్యాహ్న భోజనం వంటను, డైనింగ్ రూంను పరిశీలించారు. లివిద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని ఆరా తీసారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా సింగరేణి మండల తహసీల్దారు రమేశ్, ఇంచార్జి యంపిడివో రాజేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్యాంప్రసాద్, టీచర్లు తదితరులు ఉన్నారు.

# పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం : చల్ల నరసింహారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** పేదల కడుపు నింపేందుకే తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని దీంతో సన్నబియ్యం ప్రతి పేదవాడి కంచంలో మెతుకైందని తెలిపిన టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్ల నరసింహారెడ్డి. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర టియుఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ నరసింహారెడ్డి మాట్లాడుతూ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇస్తుందని, నాడు వైఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇచ్చింది మళ్లీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇస్తున్నామని, గత ప్రభుత్వం ఇచ్చిన దొడ్డు బియ్యం దళారుల చేతిలోకి వెళ్తే మన కాంగ్రెస్



ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యం ప్రతి పేదవాడి కంచంలో మెతుకైందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి, బడంగ్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూ కక్షలతో రగులుతున్న రాముపురం తండా

**మోతే : జూలై 28 ( క్రైమ్ మిర్రర్ ):** సివిల్ తగాదలో తల దూర్చుతున్న పోలీసులు మహిళ సంఘాల సభ్యులు బేరాలు కుదుర్చుకొని భూమి అక్రమ దారుల అండగా ఉంటు అసలైన భూమి యజమానులను బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు బాధితులు వాపోతూ తెలిపారు భూమి యజమానులు గ్రామంలోని భూమి చుట్టూ ఉన్న కొంత మంది రైతులు తెలిపిన వివరాల ప్రకారం గా సర్వే నంబర్51 ఆ లోని ముగ్గురు వాటాదారులకు సుమారు 27 గుంటల భూమి ఉండగా ముగ్గురు తాత ల భాగస్వామ్యం లో ఒక బావి ని ఒక గుంట భూమిలో తవ్వు కొని పారుగంత చేయడం



జరిగిందని తెలిపారు మా భూమికి సంబంధించి మరెవరికి అక్కడ భూమిగాని వాటా ధనం లేదని తేల్చి చెప్పారు. మా భూమికి సంబంధించిన భూమిలో ఉండబడిన బావి ని సుమారు ఒక లక్ష రూపాయలు ఖర్చు చేసి 250 ట్రిప్పుల మోరం పోసి పూడ్చుకోవడం జరిగిందని చెప్పారు. గ్రామం లో పెద్దల కు ఈ భూమి గురించి పూర్తి వివరాలు తెలుసునని మా భూమి తో ఎక్కడ సంబంధం లేని వారు కొంత మంది కిరాయి మనుషుల తో మా పై దౌర్జన్యం చేస్తూ గ్రామం లో అలజడి సృష్టించడం చేస్తున్నారని వాపోతు తెలిపారు మా పై గొడవ పడుతున్న వారి పై ఈ నెల 11 తారీఖున పోలీసు స్టేషన్ లో కేసు పెట్టగా ఈ రోజు వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు పైగా పోలీసు వారు మా పై దౌర్జన్యం చేస్తూ కేసులు పెడతామని బెదిరిస్తున్నారన్నారు ఇకనైనా రెవిన్యూ అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.



# దాసరి నారాయణరావు కాలనీలో ఘనంగా బోనాల వేడుకలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 38వ డివిజన్ జిల్లెలగూడ దాసరి నారాయణరావు కాలనీలో శ్రీ ముత్యాలమ్మ గుడి దగ్గర జరిగిన బోనాలు మరియు పోతురాజు వేడుకలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన 38వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అబ్బనమోని మహేశ్వరి గోపి యాదవ్, ఆలయం కమిటి సభ్యులు మహేష్ యాదవ్, మద్ది యాదగిరి యాదవ్, బెల్లి మల్లేష్ యాదవ్, వర్ధం నాగేశ్, బచ్చనమోని సైదులు యాదవ్, వంగూరి యాదయ్య యాదవ్, తోలుసూరి నరసింహా యాదవ్, బాత్కా మురళి యాదవ్, నాని యాదవ్, బెల్లి శివయాదవ్, మామిడి ప్రమోద్, కాలని పెద్దలు పాల్గొన్నారు.

# డివిజన్లో అధికారుల పాలన కొనసాగేల చర్యలు చేపట్టాలి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పదవి కాలం ముగిసిన మాజీ కార్పొరేటర్లు తమ వాహనాల నెంబర్ ప్లేట్లపై కార్పొరేటర్ అని సూచించే విధంగా ఉండడంపై బడంగ్పేట్ కార్పొరేషన్ కమిషనర్ కి మహేశ్వరం నియోజవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. బడంగ్పేట్ నగరపాలక సంస్థ పాలకవర్గం పదవీకాలం ముగిసి ఆరు నెలలు పూర్తయిన కూడా ఇప్పటికీ తమ వాహనాల నెంబర్ ప్లేట్లపై కార్పొరేటర్ అనే పదాన్ని కొనసాగిస్తున్నారని ఇప్పటికే తామే కార్పొరేటర్ అనుకుంటూ స్థానికంగా వారు అధికారులను చలాయిస్తున్నారు ఈ విషయంపై స్పందించి వాహనాల నెంబర్ ప్లేట్లపై కార్పొరేటర్ అనే పదాన్ని తొలగించడంతోపాటు ఆయా డివిజన్లో అధికారుల పాలన కొనసాగేలా తగు చర్యలు తీసుకోవాలని లేనియెడల సదరు మాజీ కార్పొరేట్లపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరుగుతుందని వల్లపు సుభాని యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, వరుణ్ రెడ్డి, నరసమ్మ, భాస్కర్, వెంకటేష్, శివ, నర్సింగ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక కారణాల వల్ల యువకుడి ఆత్మహత్య



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** పర్వేద గ్రామానికి చెందిన చాకలి వెంకటేష్ రాత్రి 9 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరు లేని సమయం చూసి ఉరి వేసుకొని చనిపోయాడు. వివరాలు ఇలా ఉన్నాయి. కుటుంబ కలహాల కారణంగా మనస్థాపానికి చెంది వెంకటేష్ ఉరివేసుకొని చనిపోయాడు కుటుంబ సభ్యులు పోలీసులకు తెలపడంతో ఇట్టి విషయమై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఆరోపణలు చేయడమే కేటీఆర్ పనిగా పెట్టుకున్నారు

**టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్**



**కూకట్ పల్లి, జులై 28 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బిజెపి, టిఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పై కువిమర్శలు చేస్తున్నారని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ పేర్కొన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ తమ పాలనలోని తప్పులను తన చేతగానితనాన్ని ప్రస్తుత ప్రభుత్వంపై వేయాలని చూస్తున్నారన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు కు%శీ%గుబాటుకు పగుళ్లకు కాంగ్రెస్ నాయకులే కారణం అంటూ కేటీఆర్ చేసిన విమర్శలను రమేష్ ఎద్దేవా చేశారు. ప్రభుత్వాన్ని నువ్వు నడుపుతూ కూడా మేడిగడ్డ కుంగుబాటుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోకుండా రెండేళ్ల తర్వాత ఇప్పుడు కాంగ్రెస్ పార్టీపై నెపం వేయాలని చూడడం నీ చేతగాని తనానికి నిదర్శనం అన్నారు. మేడిగడ్డ విషయంలో కేటీఆర్ మతి ఉండే మాట్లాడుతున్నారా అంటూ రమేష్ ప్రశ్నించారు. అదేవిధంగా కేటీఆర్ ఇటీవల భాజపా నాయకుడు సీఎం రమేష్ వద్ద ఓ సామాజిక వర్గం పై బూతులు మాట్లాడుతూ విమర్శించడాన్ని ఆయన సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గం పార్టీ కార్యాలయం హేమ దుర్గ భవన్ నుంచి ఓ ప్రకటన విడుదల చేశారు. రాజకీయ అవసరాల కోసం వాడుకున్నన్నాళ్లు వాడుకొని ఇప్పుడు ఆ సామాజిక వర్గాన్ని విమర్శించడాన్నిఆయన తప్పు పట్టారు బీసీల అభివృద్ధికి 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటు ఆమోదం కోసం పంపించిందన్నారు. అయితే ఈ విషయంలో ఎక్కడ కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ ఆదరణ పెరుగుతుందోనని భావించిన భాజపా నాయకులు బీసీ రిజర్వేషన్లు పై కూడా విమర్శలకు దిగటం వారి అజ్ఞానానికి నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు. కేంద్ర మంత్రి స్థాయిలో ఉన్న బండి సంజయ్ సైతం తన అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారన్నారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ముస్లిమ్స్ కు లబ్ధి చేకూరుతుందని చెప్పడాన్నితిరస్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యూరియాను బ్లాక్ మార్కెటింగ్ చేయాలని చూస్తుందన్నభాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు మాటలను బండిరమేష్ ఖండించారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ జరగనీయదని అదే జరిగితే దోషులపై కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు రాష్ట్రంలోని రైతులందరికీ యూరియాను అందుబాటులో ఉంచుతుందని రమేష్ పేర్కొన్నారు.



## లైబ్రరీ పుస్తకాలు పంపిణీ చేసిన ఎంఈఓ

**వాజేడు, జులై 28, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల సమగ్రాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని పంపిణీ చేసిన లైబ్రరీ పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని వాజేడు మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు అన్నారు. వాజేడు మండలంలోని 38 పాఠశాలలకు లైబ్రరీ పుస్తకాలను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు సోమవారం అందజేశారు. అనంతరం ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పిల్లలకు చదువు ఎంతో ముఖ్యమని, చదివే అలవాటును అలవర్చుకొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, పుస్తకాలు చదవడం ద్వారా పిల్లలు కొత్త పదాలు నేర్చుకుంటారని, భాషా నైపుణ్యాలు మెరుగుపడతాయని, వారి ఊహాశక్తిని పెంచుకుంటారని, పిల్లలు కొత్త పదాలు, భావనలు, ప్రపంచం గురించి తెలుసుకోవడానికి సహాయ పడతాయని అన్నారు. అలాగే లైబ్రరీ పుస్తకాలను సక్రమంగా ఉపయోగించి విద్యార్థులు చదివే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఉందని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.

## అన్యాక్రాంతమవుతున్న వెంకటేశ్వర స్వామి ఆలయ భూములపై విచారణ చేపట్టండి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన భూములపై సర్వే చేపట్టి ఆలయానికి సంబంధించిన భూములు అన్యక్రాంతం కాకుండా ప్రతిష్ట చర్యలు చేపట్టాలంటూ రాష్ట్రీయ హిందూ ధర్మ రక్షణ ఆర్గనైజేషన్ డిమాండ్ చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా హిందూ దేవాలయాలకు సంబంధించిన భూములు ఇతర ఆస్తులు అధికారుల నిర్లక్ష్యంతో కబ్జాకు గురవుతున్నాయని రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల పరిరక్షణకు రాష్ట్రీయ హిందూ ధర్మ రక్షణ ఆర్గనైజేషన్ తరపున పోరాడుతామని అందులో భాగంగానే జిల్లెలగూడ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన భూముల విషయంపై ప్రశ్నించడానికి ఆలయానికి రాగా ఈవో లేకపోవడంతో ఫోన్లో సంప్రదించడం జరిగిందని మరోసారి ఈవోని సంప్రదించి ఆలయ భూములకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకుంటామని రాష్ట్రీయ హిందూ ధర్మ రక్షణ ఆర్గనైజేషన్ అధ్యక్షులు ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, గణేష్, స్వామి పాల్గొన్నారు.



## ఆగస్టు 1న జరిగే చేయూత పెన్షన్ దారుల జిల్లా సన్నాహక సభను జయప్రదం చేయండి



**కోదాడ జులై 28 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: ఆగస్టు ఒకటో తారీకు హుజూర్నగర్ కేంద్రంలో జరిగే చేయూత పెన్షన్ దారుల జిల్లా సన్నాహక సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎలమర్తి రాము పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని కావున వితంతువులు ఒంటరి మహిళలు ఆసరా పెన్షన్ దారులు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు 4000రూ వికలాంగులకు 6000 రూ పూర్తిగా అంగవైకల్యం కలిగిన వారికి 15000 రూ పెన్షన్ పెంచాలని ఆగస్టు 13న హైదరాబాదులో జరిగే వికలాంగుల ఆసరా పింఛన్ల మహా గర్జన సభను జయప్రదం చేయుట కొరకే ఆగస్టు 1 న హుజూర్ నగర్ లో వికలాంగుల చేయూత ఆసరా పెన్షన్ల మహాసభ జరుగుతుందని తెలిపారు

## కొత్త రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ: వరప్రసాద్ రెడ్డి



**కోదాడ జులై 28 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో అర్హులైన నిరుపేదలకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం పట్టణంలోని స్థానిక ఆర్ ఎస్ వి ఫంక్షన్ హాల్ నందు నిర్వహిస్తున్నట్లు కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ ఎమ్మార్వో వాజిద్ అలీ సంబంధిత అధికారులు పాల్గొంటారని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ ఎస్టీ బీసీ కుటుంబాల వారికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం రాష్ట్రంలో పండుగలా జరుగుతుందని తెలిపారు రాష్ట్ర పౌరుల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశం ప్రకారం కోదాడ శాసనసభ్యులు పద్మ రెడ్డి పిలుపుమేరకు గుడిబండ గ్రామం నుండి సుమారు 900 మంది కొత్తవారికి రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందని అర్హులైన నిరుపేద కుటుంబాలు లబ్ధిదారులు కార్యక్రమానికి వచ్చి అధికారుల చేతుల మీదుగా కార్డులు తీసుకొని వెళ్లాలని కోరారు

## సీత్లా భవాని వేడుకల్లో పాల్గొన్న దశరథ్ నాయక్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** కడ్తాల్ మండలంలోని నార్లకుంట తండాలో సీత్లా భవాని వేడుకలు సోమవారం ఘనంగ నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బంజారాలు పాడిపంటలు మంచిగా పండాలని సీత్లా భావాన్ని కొలుస్తారని తెలిపారు. బంజారాల సంప్రదాయాన్ని భవిష్యత్తు తరాలకు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ ని నార్లకుంటవాసులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూజా దేవా,



మాజీ ఎంపీటీసీ ప్రియా రమేష్, నాయకులు హానియా, రామచందర్, యాదయ్య, హరికిషన్, బిచ్చ, మహేష్, నర్సింజ్, రమేష్, రవి, యాదయ్య, భాస్కర్, శీను, వినోద్, గణేష్, రమేష్, హరి, రూప్ సింగ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిపై నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి
- పాడి కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు యూత్ కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(కడ్తాల్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై నిరాధార ఆరోపణలు చేస్తే చూస్తూ సహించేది లేదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వెంటనే ముఖ్యమంత్రికి క్షమాపణలు చెప్పాలని యూత్ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో కౌశిక్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని కల్వకుర్తి నియోజకవర్గం అసెంబ్లీ ఉపాధ్యక్షులు షాబుద్దీన్ ఆధ్వర్యంలో పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన అసత్య, దుర్మార్గపు ఆరోపణలు కేవలం రాజకీయ కుళ్ళుకను, బీఆర్ఎస్ యొక్క దిగజారుడు సంస్కృతిని బట్టబయలు చేస్తున్నాయన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకుడనీ, ఆయన నిజాయితీ, పారదర్శకత, ప్రజాసేవా సంకల్పం తెలంగాణ ప్రజలందరికీ తెలుసనీ అన్నారు. ఇలాంటి నాయకుడిపై ఈ హీనమైన ఆరోపణలు చేయడం బీఆర్ఎస్ దిగజారుడుతనాన్ని చాటి చెబుతోందన్నారు. పాడి కౌశిక్ రెడ్డి గతంలోనూ ఇలాంటి అర్థరహిత ఆరోపణలతో కెసిఆర్, కేటీఆర్ మెప్పుకోసం రాష్ట్ర ప్రతిష్టతను దెబ్బతీయడం, ప్రజలను గందరగోళానికి గురిచేయడం, రాష్ట్రంలో అశాంతిని రెచ్చగొట్టడం చేస్తున్నారనీ విమర్శించారు. ఈ ఆరోపణలకు ఒక్క సాక్ష్యం ఒక్క ఆధారం లేదని, ఇది కేవలం రాజకీయ కక్ష సాధింపునని, ప్రజల దృష్టిని మళ్లించే దుర్మార్గపు కుట్ర రాజకీయాలతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. మీ దుష్ప్రచారాన్ని, మీకుటిల రాజకీయాలను గమనిస్తున్న ప్రజలందరూ తగిన బుద్ధి చెప్తారన్నారు. ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి బాటలో దూసుకెళ్తోందన్నారు. ఆరు గ్యారంటీల అమలులో భాగంగా, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు ఉచిత ప్రయాణం, ఉచిత కరెంటు, కొత్త రేషన్ కార్డ్స్ మరెన్నో ప్రజల జీవన ప్రమాణాలను ఉన్నతం చేస్తున్నాయన్నారు. ఈ సంక్షేమ పథకాలను ప్రజలకు అందుతుంటే సహించలేక, బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి నీచమైన ఆరోపణలతో ప్రజలను గందరగోళానికి గురిచేయాలని చూస్తోందన్నారు. తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా యువత, ఈ కుట్రలను ఎన్నటికీ సహించరనీ తెలిపారు. ఇలాంటి అసత్య ఆరోపణలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు వెంటనే మానుకోవాలని హెచ్చరించారు. అసత్యాలతో ఈ హీనమైన ఆరోపణలు కొనసాగిస్తే, యూత్ కాంగ్రెస్ తరపున చట్టపరమైన చర్యలతో సహా అన్ని మార్గాల్లో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సిందనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాను కిరణ్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆకాష్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, గోసుల మల్లేష్, సందీప్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ కల్లు బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి

- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జాయింట్ కలెక్టర్ విజేందర్ రెడ్డి కి వినతిపత్రం ఇచ్చిన సీపీఎం

**కూకట్ పల్లి, జులై 28 (క్రైమ్ మిర్రర్) :** కల్తీ కల్లు బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ సోమవారం సిపిఎం కూకట్ పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బలపురం రాజశేఖర్ కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం.శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్ పల్లి మండల ప్రాంతంలో హైదర్ నగర్, ఎల్లమ్మబండ, భాగ్యనగర్ కాలనీ, ఇంద్రానగర్, ఇంద్ర హిల్స్ తదితర బస్తీలలో ఉన్నటువంటి కల్లు కాంపౌండ్లలో అల్ప్రా జోలం, క్లోరోఫామ్,డైజోఫామ్ తదితర మత్తు పానీయాలు మురికినీటిలో కలిపి కల్తీ కల్లు తయారు చేసి అమ్మటం మూలంగా దాని త్రాగటం వలన పరిసర ప్రాంతాల 14 మంది ప్రజల ప్రాణాలు పోయాయని ఇంకా వందలాది మంది అనారోగ్యానికి గురై ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారని అన్నారు. నిరుపేదలు రోజు కూలినాలు చేసుకునే కష్టజీవులు ప్రైవేట్ హాస్పిటల్లో లక్షల రూపాయలు ఫీజులు అవుతున్నాయని, వాటిని భరించే స్తోమత వారికి లేదని అన్నారు. అయినా కానీ తమ ప్రాణాలు కాపాడుకోవడం కోసం అప్పులు చేసి వైద్యం చేయించుకుంటున్నారని అన్నారు. ఇలాంటి నిరుపేద కుటుంబాలను ప్రభుత్వాలు ఆదుకోలేకపోగా యాజమాన్యాలకు తొత్తులుగా వ్యవహరిస్తూ ఇప్పటివరకు నష్టపరిహారం బాధితులకు చెల్లిస్తామని ముందుకు రాలేదని అందుకే భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం కూకట్ పల్లి మండల కమిటీ తరపున కలెక్టర్ ఆఫీస్ వద్ద సోమవారం ఆందోళన, ధర్నా కార్యక్రమం చేయడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిదుర వీడి కల్లు కాంపౌండ్ల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని అన్నారు. చనిపోయిన వారి కుటుంబాలకు రూ30 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని, చికిత్స పొందుతున్న వారికి ఐదు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.



తెలంగాణ రాష్ట్రంలో కల్తీకల్లును నిషేధించాలని అన్నారు. 14 మంది చావు కు కారణమైన యాజమాన్యంపై హత్య నేరం కింద కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కల్తీకల్లు సేవించడం వల్ల అనారోగ్య సమస్యలు వచ్చి ప్రాణాలు ఎలా పోతున్నాయో ప్రభుత్వ అధికారులు బస్తీ లలో అవగాహన సదస్సులు పెట్టి వివరించాలని అన్నారు. ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ప్రతిరోజు కల్లు కాంపౌండ్లలో ఉదయం సాయంత్రం రెండు పూటలు తనిఖీలు చేపట్టాలని తెలిపారు కల్తీ కల్లు తయారీకి ఉపయోగపడే రసాయనాలను నిషేధించాలని అన్నారు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో తినే అన్ని ఆహార పదార్థాల్లో మంచి నూనె అల్లం పేస్ట్ కారం పాలు బిర్యాని ఫాస్ట్ ఫుడ్ తదితర ఆహార పదార్థాలలో కల్తీ జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.తదనంతరం జాయింట్ కలెక్టర్ విజేందర్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు పల్లి ధర్మారావు, బి.రాములు,వి. లక్ష్మీ పతిరావు, జె.మల్లేష్, తమ్మినేనికృష్ణారావు, రాఘవరావు బాధితులు నాగరాజు, వెంకటేష్,రాణి, రవి,భీమ్రాజ్,తదితరులు పాల్గొన్నారు.





## లిటిల్ స్టార్ చిల్డ్రన్స్ క్లినిక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, జులై 28 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల డివిజన్ పరిధిలోని పైప్ లైన్ రోడ్ కోణార్క్ హాస్పిటల్ సమీపంలో డాక్టర్ జే.వికాస్ రెడ్డి, డాక్టర్ శివానిల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన లిటిల్ స్టార్ చిల్డ్రన్ క్లినిక్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై క్లినిక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన హాస్పిటల్ ఏర్పాటు ఎంతో అవసరమని, ఈ ప్రాంతంలో పిల్లలకు ప్రత్యేక ఆసుపత్రి ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాలే నాగేష్, ఎల్లా గౌడ్, పులి మహేష్, బాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తుతో మరిన్ని అవార్డులు సాధించి సామాజిక సేవలు అందించి ప్రజలు మన్ననలు పొందాలి

**కూకట్ పల్లి, జులై 28 (క్రైమ్ మిర్రర్) :** భవిష్యత్తుతో మరిన్ని అవార్డులు సాధించి సామాజిక సేవలు అందించి ప్రజలు మన్ననలు పొందాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అన్నారు. ఇటీవల అనెలిప్ గ్రూప్ నుండి సోషల్ సర్వీస్ కేటగిరీ లో కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ కు చెందిన కర్నానాగరాజు బ్రాండ్ ఆఫ్ ఇండియా 2025 అవార్డు అందుకున్న సందర్భంగా వారు సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండిరమేష్ ను మర్యాద పూర్వకంగా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో కలిసారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ కార్మిక నాయకులు, పిజెఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కర్నానాగరాజు కు బ్రాండ్ ఆఫ్ ఇండియా అవార్డు రావటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తాను చేసిన సామాజిక సేవలను గుర్తించి నా నియోజకవర్గంలో ఉంటున్న వ్యక్తి కి అవార్డు రావడం ఎంతో అభినందనీయమని వారు తెలిపారు. పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంకా అనేక సేవ కార్యక్రమాలు చేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. తను చేసిన సేవలకు తగిన గుర్తింపు అవార్డు రూపంలో వచ్చిందని ముందు ముందు అనేక అవార్డులు తెచ్చుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ నాయకులు కర్న పెంటయ్య, మునిసిపల్ మాజీ చైర్మన్ లక్ష్మయ్య పాల్గొన్నారు.





# మేఘన్న అభయహస్తం

**మృతురాలి కుటుంబానికి మేఘన్న రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేత**

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** వనపర్తి మున్సిపాలిటీ 4వ వార్డు బాలనగర్ కు చెందిన ఎద్దుల తిరుపతయ్య మాతృమూర్తి ఎద్దుల రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఇట్టి విషయాన్ని ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు బి. మన్యం కొండ, స్థానిక మాజి కౌన్సిలర్. పద్మ పరశురాంలు వనపర్తి శాసనసభ్యులు. తూడి మేఘా రెడ్డి గారికి, నియోజకవర్గ సమన్వయ కర్త. లక్కాకుల సతీష్ కుమార్ గారికి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే. మేఘా రెడ్డి అన్నగారు మేఘన్న అభయస్థం ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు రూ. 5వేల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ నాయకులు మృతురాలి పార్థికదేహానికి పూలమాల వేసి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు నరేందర్, కురుమూర్తి, లక్ష్మణ్, రాజు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించిన బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరతథ్‌చంద్ర



**గండిపేట్(క్రైం మిర్రర్):** కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమం సోమవారం జరిగింది. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరతథ్‌చంద్ర 3వ డివిజన్‌లోని మాధవినగర్ కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తపై కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈఈ వి.రాజ్‌కుమార్, జి.వెంకట్‌రెడ్డి, వార్డు ఆఫీసర్ అహ్మద్, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్‌పీలు, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# డెలివరీ బాయ్ దాడి కేసులో ముగ్గురు నిందితులకు రిమాండ్

**కుత్బుల్లాపూర్, జులై 28 (క్రైమ్ మిర్రర్) :** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ రోడ్డులో ఈ నెల 7వ తేదీన సాయంత్రం ఎం.శ్రీకాంత్ అనే డెలివరీ బాయ్ తన డ్యూటీ ముగించుకుని ఇంటికి వస్తున్న సమయంలో ముగ్గురు వ్యక్తులు వాళ్ళు బైక్ పై కట్స్ కొడుతుండగా ఎందుకు కట్స్ కొడుతున్నారు అని ప్రశ్నించి.. బైక్ హారన్ కొట్టినందుకు శ్రీకాంత్ అనే వ్యక్తి పై ముగ్గురు యువకులు తీవ్రంగా దాడి చేసి గాయపర్చిన కేసులో జగద్గిరిగుట్ట పోలీసులు నిందితులను రిమాండ్ చేశారు. జగద్గిరిగుట్ట ఇన్స్పెక్టర్ నర్సింహా తెలిపిన వివరాల ప్రకారం....జగద్గిరిగుట్ట రిక్షా పుల్లర్స్ కాలానికి చెందిన అనిమల దీపక్, శ్రీనివాస్ నగర్ కు చెందిన కడం వసంత్, గుట్ట ఎన్టీఆర్ నగర్ కు చెందిన ఈ. అర్జున్ గౌడ్ అనే ముగ్గురి నిందితులను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లుగా తెలిపారు.



# ప్రఖ్యాత అనంత్ డైమండ్స్ నుండి అద్భుతమైన బ్రైడల్ జ్యువెలరీ ఎగ్జిబిషన్

**ప్రారంభించిన పి ఏ సి చైర్మన్ అరెకపూడి గాంధీ**

**నాణ్యత, డిజైన్, కారిగిరిలో అత్యుత్తమతకు నిదర్శనం**

**కూకట్ పల్లి, జులై 28 (క్రైమ్ మిర్రర్) :** ప్రఖ్యాత ఆభరణాల బ్రాండ్ అనంత్ డైమండ్స్, తన ప్రత్యేక బ్రైడల్ జ్యువెలరీ ఎగ్జిబిషన్ ను జూలై 27, 28 తేదీలలో హొటల్ అభినంద్ గ్రాండ్, కూకట్‌పల్లి లో ఘనంగా నిర్వహించింది. ఈ ప్రదర్శనను శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి ఏ సి చైర్మన్ అరెకపూడి గాంధీ స్వయంగా ప్రారంభించారు. ఈ రెండు రోజుల ప్రదర్శనకు వందల సంఖ్యలో సందర్శకులు హాజరై అనంత్ డైమండ్స్ ప్రత్యేక డిజైన్లను, అధిక నాణ్యతను, కళాత్మక కారిగిరిని ఎంతో మెచ్చుకున్నారు. సాంప్రదాయ దేవాలయ నమూనాల నుంచి ఆధునిక డైమండ్ డిజైన్ల వరకు –ప్రతి డిజైన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా అనేక మంది మహిళలు, పెళ్లికూతుళ్లు తమకిష్టమైన బ్రైడల్ జ్యువెలరీను ఎంచుకున్నారు. అందరూ మా కలెక్షన్‌ను ఎంతో ఇష్టపడి ప్రశంసించారు. మరింత కలెక్షన్‌ను





చూడాలనుకుంటున్న ప్రతి ఒక్కరిని మా అనంత్ డైమండ్స్ షోరూమ్ జూబ్లీహిల్స్ రోడ్ నెం. 46కు హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాం. మీ స్వప్నాల ఆభరణం ఇక్కడ మీకోసం ఎదురుచూస్తోంది! ఈ కార్యక్రమం లో అనంత్ డైమండ్స్ అధినేత లు జాస్తి అనంత్ పద్మ శేఖర్, జాస్తి భాను ప్రకాష్, జాస్తి విష్ణు ప్రియ షో రూమ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ అభివృద్ధికి తనసాయశక్తుల కృషి చేస్తా

**అత్తాపూర్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి రావుల జగన్**

**గండిపేట్(క్రైం మిర్రర్):** భారతీయ జనతా పార్టీని మరింత అభివృద్ధి పరిచేందుకు తనవంతు కృషి అందిస్తానని అత్తాపూర్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి రావుల జగన్ అన్నారు. అత్తాపూర్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శిగా రెండవసారి నియమితులైన సందర్భంగా ఆయనను నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను నమ్ముకోని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బలమైన నాయకత్వాన్ని అందిస్తూ నాపైన ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని తెలిపారు. పార్టీ బలోపేతం కోసం తన సాయశక్తుల కష్టపడి పని చేస్తానన్నారు. తమకు ఆదర్శంగా ఉంటూ మార్గ నిర్దేశం చేస్తున్న చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి





శ్రీధర్, జిల్లా కార్యదర్శి కొమురయ్య, జిల్లాస్థాయి నాయకుల నుంచి బూత్‌స్థాయి నాయకుల వరకు అందరికి పేరు పేరున ధన్యావాదాలు తెలిపారు.

# ప్రతి నాయకుడు, కార్యకర్త బీజేపీ పార్టీ బలోపేతానికి పాటుపడాలి

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజల్లో ఉంటూ బీజేపీ పార్టీ బలోపేతంలో భాగస్వాములు కావాలని అత్తాపూర్ డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షుడు సులిగే వెంకటేష్ అన్నారు. రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు రాజ్‌భూపాల్‌గౌడ్ ఆదేశాల మేరకు అత్తాపూర్ డివిజన్ బీజేపీ పార్టీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఉమాభాయి, అనురాధ బీబీనగర్, శ్రీకాంత్‌చారి, ఎస్.నరేష్, ప్రధాన కార్యదర్శిగా రావుల భాస్కర్, పెంజర్ల వెంకట్‌రెడ్డి, కార్యదర్శులుగా పొట్ట గాయత్రి, ఎల్.శివరాజ్‌గౌడ్, విజయ, స్వామి, రాము, కోశాధికారిగా జి.లక్ష్మీకాంత్‌రెడ్డిలను ప్రకటించారు. వారు మాట్లాడుతూ అత్తాపూర్ డివిజన్‌లో మరోకసారి కాషాయ జెండా ఎగిరే వరకు నిరంతరం పోరాటం చేఆస్తమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల




పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాడెం సుధాకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ విజయ్‌కుమార్, జయానంద్‌రెడ్డి, కిరణ్‌చారి,జి.రాజు, సరిత, బాలకృష్ణ, జితేందర్‌సింగ్ పాల్గొన్నారు.



## అన్ని కాలనీలను అభివృద్ధి పరుస్తున్నాం

**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర**

**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని కాలనీలను అభివృద్ధి పరుస్తున్నామని కమీషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా మాధవినగర్ కాలనీలో పర్యటించారు. మాధవినగర్ కాలనీ డెవలప్‌మెంట్ విషయంపై కమీసనర్‌తో కాలనీ వాసులు సమావేశం నిర్వహించారు. పలు సమస్యలపై ఆయనకు వివరించి పరిష్కరించేలా చూడాలని కోరారు. దీనికి కమీషనర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాధవినగ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చెత్తపై బండ్లగూడలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవగాహన



**గండిపేట్(క్రైం మిర్రర్):** కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా సోమవారం కిస్మత్‌పూర్‌లోని కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో తడి, పొడి, హానికర చెత్తపై స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఆయన మాట్లాడుతూ బండ్లగూడ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి మహిళను భాగస్వామ్యం చేస్తూ నూతన సంఘాల ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డి.చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్‌వో కె.శివకుమార్, టీఎంసీ ఎస్.శ్రీలత, ఆర్‌పీలు, ఎస్‌హెచ్‌జీ సభ్యులు పాల్గొన్నారు.



# అత్తాపూర్ డివిజన్‌లో రూ.1.40 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్‌నియోజకవర్గంలోని జీహెచ్‌ఎంసీ సర్కిల్-11 పరిధిలోని అత్తాపూర్ డివిజన్‌లో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సోమవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.1.40 కోట్ల అంచనా వ్యయంతో ఈ పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా తేజస్వీనగర్, లక్ష్మీనగర్, రెడ్డి బస్తీ, సిక్ చావని ప్రాంతాలలో రూ.91 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, ఓపెన్ జిమ్, ప్యాచ్‌వర్క్‌లకు శంకుస్థాపన చేశారు. అదే విధంగా అత్తాపూర్ డివిజన్‌లోని వివిధ ప్రాంతాలలో రూ.49 లక్షల వ్యయంతో యూజీడీ(అండర్ గ్రౌండ్ డ్రైనేజీ) పనులకు కూడా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజల దీర్ఘకాల డిమాండ్లను నెరవేరుస్తూ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఈ పనులన్నీ పూర్తయితే స్థానికులకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని అన్నారు. వర్షాకాలం దష్ట్యా యూజీడీ పనులు అత్యంత ప్రాధాన్యతను



సంతరించుకున్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ అభివృద్ధి పనులు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఎంతగానో దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అ్యధికారులు, స్థానిక కార్పొరేటర్ మోంద్ర సంగీతగౌరీశంకర్, నాయకులు, ఆయా కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

# పెబ్బేరులో ఫర్టిలైజర్ షాపులను ఆకస్మిక తనిఖీ




**పెబ్బేరు జూలై 28. క్రైం మిర్రర్:** లైసెన్సు కలిగిన ఫెర్టిలైజర్స్ షాపులోనే విత్తనాలు కొనాలని వ్యవసాయ అధికారి షేక్ మున్నా,తాసిల్దార్ మురళి, ఎస్ఐ యుగంధర్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం మండల కమిటీ నియమించి సోమవారం మండల కేంద్రంలోని పెబ్బేరు పట్టణానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి నకిలీ ఎరువులు అమ్ముతున్నారని మండల వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయగా పెబ్బేరు పట్టణంలోని ఫర్టిలైజర్ షాపులను ఆకస్మిక తనిఖీ చేసి షాప్ లలోని విత్తనాలు, మందులను రికార్డులు లైసెన్సు లకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు లైసెన్సు కలిగిన మందుల షాపులలోనే విత్తనాలను, మందులను కొని నష్టాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. యజమానులు నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే వారిపై చర్యలు తీసుకొని లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు. పలు షాపులో యజమానులు ప్రతి వస్తువును ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని సూచించారు. ఎరువుల బస్తాలను ఈపీఓఎస్ మిషన్ ల ద్వారా ఆధార్ కార్డు నెంబర్లు ఏంటర్ చేసి దానికి అనుగుణంగా ఎరువులను అమ్మాలన్నారు. షాపులలో ఉన్న ఎరువుల బస్తాలను ఈపీఓఎస్ మిషన్లో అమ్మిన ఎరువుల బస్తాలను సరి చూసి పరిశీలించామన్నారు. అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# విద్యార్థులు చక్కగా చదువుకోని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి**

**గండిపేట్(క్రైం మిర్రర్):** విద్యార్థులు చక్కగా చదువుకోని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి సూచించారు. కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఎస్‌ఏ గ్లోబల్ సంస్థ వారు విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి హాజరై విద్యార్థులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు




అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఎస్‌ఏ గ్లోబల్ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపి వారిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎస్‌ఏ గ్లోబల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి 1 లక్ష రూపాయల విరాళం అందజేసిన పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు

### కృతజ్ఞతలు తెలిపిన ఉకొండి గ్రామస్థులు



**మునుగోడు (జులై 28) :** మునుగోడు మండల పరిధిలోని ఊకొండి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న శ్రీశ్రీశ్రీ ఇంద్రపాల ముత్యాలమ్మ దేవాలయంలో మునుగోడు గ్రామానికి చెందిన కీఎఎ శేఎఎ పాలకూరి ముత్తమ్మ మల్లయ్య ల జ్ఞాపకార్థం కుమారుడు కోడలు మునుగోడు గ్రామపంచాయతీ మాజీ కో ఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు ఆలయములో అమ్మవారి విగ్రహం,పోతురాజు విగ్రహం లతోపాటు గర్భాలయ రాతి సింహద్వారం లకు 1 లక్ష 116 రూపాయలు ( విరాళం) అందజేశారు...గ్రామస్థులు మాట్లాడుతూ మా గ్రామములో నూతనంగా నిర్మాణం చేపడుతున్న గుడి నిర్మాణానికి అడగగానే ముందుకు వచ్చి 1 లక్ష రూపాయలతో అమ్మవారి,పోతురాజు విగ్రహాలతో పాటు గర్భాలయ రాతి సింహద్వారం ఏర్పాటుకు ముందుకు రావడం అభినదనీయం అన్నారు..పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. పొలగొని సత్యం, పొలగొని సైదులు గౌడ్,నిమ్మల జగాలు,స్వామి, యర్రమాద వెంకన్న, గాదం లింగస్వామి, బోయపల్లి స్వామి,దొడ్డి రవి,నవీన్,స్వామి గ్రామస్థులు పాల్గొన్నారు.

# సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన పనులు వేగంగా పూర్తి చేయాలి





**హత్నూర క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జులై 28:** హత్నూర కేజీబీవీ పాఠశాలలో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య, హత్నూర కేజీబీవీ పాఠశాలలో రాత్రి నిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాలలో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. పాఠశాలలో అన్ని తరగతులు డిజిటల్ విధానంలో ప్రణాళిక ప్రకారం బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. భవిష్యత్తులో విద్యార్థులు కాంపిటేటివ్ పరీక్షలు ఐఐటి నీటి ఎంసెట్ ఇలాంటి పరీక్షలకు సిద్ధపడేలా ప్రోత్సహించాలన్నారు. కేజీబీవీ విద్యార్థులకు కంప్యూటర్ కు సంబంధించిన ఎమ్మెస్ వర్డ్ ఎక్సెల్ లను నేర్పించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. కలెక్టర్ విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేశారు. పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ను, డైనింగ్ హాల్ కిచెన్ షెడ్డును, స్టోర్ రూమ్ ను డిజిటల్ తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. స్టడీ అవర్ లో విద్యార్థులతో మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అవసరమైన మౌలిక వసతులు మౌలిక వసతుల మెరుగు కోసం సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా పాఠశాలలో మౌలిక వసతుల మెరుగు కోసం రూ 19.5 లక్షల నిధులు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం రుచికరమైన భోజనం ప్రతిరోజు అందించాలని సిబ్బందికి సూచించారు. వర్షాకాలంలో విద్యార్థులు అనారోగ్యాల బారిన పడకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని సిబ్బందికి కలెక్టర్ సూచించారు. పాఠశాల పరిసరాల లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, రుచికరమైన భోజనం అందించాలని ఇప్పటి నుండి విద్యార్థులకు భవిష్యత్తుపై భవిష్యత్తులో చదివే వివిధ కోర్సులపై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఇతర అధికారులు ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం కలెక్టర్ ప్రావిణ్య, జడ్పీ డిప్యూటీ సీఈవో స్వప్న, తాసిల్దార్ షేక్ పర్వీన్, ఎంపీడీవో తదితర అధికారులు కేజీబీ పాఠశాలలో రాత్రి విద్యార్థులతో కలిసి నిద్రించారు.

**ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై కలెక్టర్ సమీక్ష:**

హత్నూర మండల పర్యటనలో భాగంగా కలెక్టర్ పి. ప్రావిణ్య మొదటగా ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, తాసిల్దార్ షేక్ పర్వీన్, జెడ్పి డిప్యూటీ సీఈవో స్వప్న లతో మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమీక్ష జరిపారు. మండలానికి 596 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా ఇప్పటివరకు 582 మందికి ప్రొసిడింగ్లు అందజేసినట్లు అధికారులు కలెక్టర్ తెలిపారు. వీటిలో 232 ఇండ్ల నిర్మాణం పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘాల సభ్యులలో అర్హులైన వారికి స్త్రీ నిధి, ఎస్ హెచ్ జి గ్రూప్ లోన్ లు విరివిగా అందించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులలో బేస్మిట్ స్థాయికి రాగానే లబ్ధిదారులకు మొదటి బిల్లు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కు సూచించారు. మంజూరైన లబ్ధిదారులందరూ ఇండ్ల నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించేలా వారికి అవగాహన కల్పించాలని అధికారులకు మండలంలోని ఆదర్శ పాఠశాలలో అవసరం ఉన్నచోట మౌలిక వసతులను ఉపాధి హామీ పథకం ద్వారా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించిన దరఖాస్తులు వివరాలను తాసిల్దార్ ని అడిగి తెలుసుకున్నారు. ంవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులు, పరిష్కరించిన వివరాలను వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలని తహసిల్దార్ కు సూచించారు ఈ కార్యక్రమంలో డిఇఓ వెంకటేశ్వర్లు, టీజీ ఈడబ్ల్యుఐడీసీ, శ్రీనివాస్ రెడ్డి, డిఈ రాజు, కెజిబివి ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





